# ప్రపంచీకరణ నేపద్యంలో తెలుగు అనువాదాల ఆవశ్యకత

అనువాదమంటే ఒక భాషలోని ఆలోచనల్ని, భావాల్ని, సంస్కృతిని మరో భాషలో ప్రకటించడం. తెలుగు తర్జుమా, భాషాంతీకరణ అనేవి దీనికి సమానార్ధకాలు. SIL వారి లెక్కల ప్రకారంనేడు ప్రపంచంలో వ్యవహారంలో ఉన్న భాషలు 6900. భాషా శాస్త్రజ్ఞులు సారూప్యతనాధారంగా చేసికొని వీటిని భాషా కుటుంబాలుగా విభజించారు.

ప్రతిభాషా విశిష్టమైంది. భాషా సంస్కృతుల్ని విడదీయలేం. భాష అంటే కేవలం పదాలు, వ్యాకరణంమాత్రమే కాదు. సామెతలు, జాతీయాలు, నానుడులు, ఇత్యాదివన్నీ భాషలో బాగం. అవన్నీ సంస్కృతీ సమ్మిళితాలు. అందుకే భాషా సంస్కృఉతులని విడదీయలేం.

భిన్న భాషాసంస్కృతుల్ని అనువాదాల ద్వారా తెలుసుకోవచ్చు. అనువాదం ఒకే కుటుంబానికి చెందిన భాషల మధ్య జరగవచ్చు, భిన్న కుటుంబాలకు చెందిన భాషలమధ్య జరగవచ్చు, ఒకే భాషలోని మాండలికాల(dialects) మధ్య జరగవచ్చు. ఏభాషలోని ఆలోచనల్ని, భావాల్ని అనువాదం చేయాలనుకుంటామో, దాన్ని మూల భాష (source language) అని, ఏ భాషలోకి అనువాదం చేయాలనుకుంటామో దాన్ని లక్ష్య భాష (target/receptor language) అంటాము.
చరిత్ర లాగే అనువాదమ్kకూడా ప్రాచీనమైంది. క్రీస్తు పూర్వం2100 లో హమ్మురాబికాలమ్లో బాబిలోను బహుభాషానగరంగా ఉండేది. ప్రభుత్వ విషయాలు, వాణీజ్య బమిత విషయాలు వివధభాషల్లోకి అనువదించి అందరికి అందించడానికి ప్రత్యేకంగా అనువాదకులుండేవారు. విధ భాషలోఒని పదాల్ని సేకరించి, వాటికి సమానార్ధకాల్ని తయారు చేసుకునేవారు. అలా తయారు చేసిన నిఘంటువుల్ని క్యూనివారంటాబ్లెట్లపై భద్రపరచి ఉంచేవారు.

అనువాద ప్రాచీనతకి మరో ఉదాహరణ రోసెట్టారాయి. ఇది క్రీస్తు పూర్వం 196 లో చేయబడింది. దీనిలో హైరోగ్లైఫిక్, డెమోటిక్, గ్రీకు అను మూడు భాషనువాదాలున్నాయి. అనువాద చరిత్రలో విశిష్టతను సంతరించుకున్న మరో గ్రంథం బైబిలు. ఇది క్రీ.పూ. 400 లో ప్రారంభించబడి నేటికి దాదాపు సగానికి పైగా ప్రపంచ భాషల్లోకి అనువదించబడింది.

ఇక తెలుగు అనువాద చరిత్రకొస్తే తెలుగు లిఖిత సాహిత్య అనువాదంతోనే మొదలయింది. 11 వ శతాబ్దంలో నన్నయ భారతనువాదంతో తెలుగు లిఖిత సాహిత్యానికి పునాది వేసాడు. తర్వాత 13వ శతాబ్దంలో వచ్చిన రంగనాధ రామాయణం, కేతన చేసిన దశకుమార చరిత్ర అనువాదం, ఎర్రన హరివంశనువాదం 14వ శతాబ్ధంలో బమ్మెర పోతన కావించిన భాగవత పురాణానువాదం, ప్రభోధ చంద్రోదయం, వరాహపురాణం, ఇత్యాది ఆనువాదాలు ఎన్నో వచ్చాయి.

తర్వాత వచ్చిన ప్రభంధ యుగం సాహిత్య చరిత్రలో స్వర్ణ యుగంగా పరిగణింపబడింది. కవిత్రయ కాలమ్నుండి, కృష్ణ దేవాలయకాలం వరకు తెలుగులో వివిధ సాహిత్యానువాదాలు అలరారాయి. ఆధునిక కాలంలో పేర్కోదగిన తెలుగు అనువాదాలు రవీంధ్రనాథ్ టాగూర్ (గీతాంజలి, పోస్టాఫీసు, గృహప్రవేశం, మాలిని) ఇత్యాది రచనల అనువాదం. సి. పి. బ్రౌన్ చేసిన వేమన పద్యాల అనువాదం, మేఘసందేశం, గాంధీ చరిత్ర, ఇలాంటి అనువాదాలు అడపా దడపా వస్తూనే ఉన్నాయి. కానీ పాశ్చాత్య దేశాల్లో అనువాదంపై జరుగుతున్న కృషితో పోల్చుకుంటే తెలుగు అనువాదాల కృషి మృగ్యమే అనిపిస్తుంది. అనువాదావశ్యకతను గుర్తించిన పాశ్చాత్యులు ఈ దిశగా ప్రయత్నాలు చేపట్టి ఒక్క సాహిత్యా సాహిత్యానువాదాలే కాక ఎన్నో దేశాల విజ్ఞాన సంస్కృతుల్ని తమ సొంతం చేసుకున్నారు.

ఈ విధంగా ప్రారంభమైన అనువాదం ఆధునిక యుగం వచ్చేటప్పటికి ఇది "అనువాదయుగం" (Jumpelt 1961) లేక పునరుత్పత్తి యుగం (Benjamin, 1923) అని పిలువబడే స్థాయికి చేరింది. అంతేకాదు, మరో అడుగు ముందుకేసి యంత్రానువాద యుగంగా కొనసాగుతుంది. నేడు ఎటుచూసినా మనకి వినిపించే పదాలు ప్రపంచీకరణ (Globalization), ఇంటర్నేషలైజేషన్ లేదా గ్లోబల్ విల్లేజ్ (విస్వ కుగ్రామం).

గ్లోబలైజేషన్ అంటే ప్రపంచీకరణ, లేక అంతర్జాతీయ ఐక్యత అని అర్ధం. భిన్న జాతి, భాష, సంస్కృతి, మత, రాజకీయ, ఆర్థిక నేపధ్యాల్నుండి వచ్చిన ప్రపంచంలోని ప్రజలనంతా ఏక సమాజంగా చేయడానికి చేస్తున్న ప్రయత్నమే ప్రపంచీకరణ. ప్రపంచీకరణలో భాషానువాదాలు ప్రధాన పాత్ర పోషిస్తాయనడంలో సందేహంలేదు. ఎందుకంటే జీవధారణకు ప్రాణవాయువు (ఆక్సిజన్) ఎంత అవసరమో, భావవ్యక్తీకరణకు భాష అంత అవసరం.

విస్వ కుగ్రామంగా పిలువబడుతున్న ఆధునిక యుగంలో అనువాదాలు పోషిస్తున్న పాత్ర అంతా ఇంతా కాదు. ప్రపంచంలోని సర్వభాషా సంస్కృతుల్ని విజ్ఞాన శాస్త్ర విషయాల్ని ఏకంచేయగల శక్తి అనువాదాలకు మాత్రమే ఉంది. అనువాదాల ద్వారా ప్రపంచంలోని శాస్త్రం, సంస్కృతి, విజ్ఞానం, క్రీడలు, వినోదాలు మానవులందరి సొత్తు

అవుతాయి. ఆధునిక నాగరిక ప్రపంచంలో అనువాదం ఎంతో ప్రాధాన్యత కల్గిన ప్రక్రియగా, ఆసక్తి కల్గించే విషయంగా కంపిస్తుంది.

ప్రపంచ భాషలన్నీ దేనికవే విశిష్టమైనవి. భిన్న భాషా దేశాల్ని సమకూర్చి గ్లోబల్ విల్లాజిగా చేయాలంటే అనువాదాలు తప్పనిసరి.

అనువాద విశిష్టతను గుర్తించే నేడు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, జపాన్ లాంటి దేశాల్లో వందల కొలది అనువాద సంస్థలుద్భవించి ఎంతో వేగంగా పనిచేస్తూ అనువాద రంగం ప్రపంచ ప్రాముఖ్య రంగాల్లో ఒకటిగా పరిగణింప బడుతుంది. అనువాదావశ్యకత భారత దేశంలాంటి దేశాల్లో మరి ఎక్కువగా ఉంది. ఎందుకంటే భారత దేశం భిన్న భాషలకు

అనువాదాలు ప్రాచీనకాలము నుండి ఉన్నప్పటికీ ఆధునిక కాలంలో ప్రముఖ పాత్రను వహిస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానాభివృద్ధి వెల్లివిరిసిన కారణంగా అనువాదాల ఆవశ్యకత ఎక్కువైంది. దేశ సమగ్రాభివృద్ధికి దేశంలో ప్రజలంతా సమైక్యతతో ఉండాలి. భారత దేశం భిన్న భాషలకు, భిన్న మతాలకు, భిన్న సంస్కృతులకు నిలయం. ఆయా భాషలు, మతాలు, సంస్కృతులపై సమభావం కలగాలంటే అది అనువాదాల ద్వారానే సాధ్యం. అంతే కాదు, అనువాదాల ద్వారా ప్రపంచంలోని శాస్త్రం, సంస్కృతి, విజ్ఞానం, క్రీడలు, వినోదాలు మానవుని ఉమ్మడి సొత్తు అవుతాయి.

ఐక్యరాజ్య సమితి 2008 సంవత్సరాన్ని ప్రపంచ భాషల సంవత్సరంగా ప్రకటించి, క్షీణదశలో ఉన్న భాషల పరిరక్షణకు కృషి చేస్తుంది. ఈనెల 21ని మాతృ భాషాదినంగా ఆచరించాము. మాతృ దేశంలో తెలుగుకు ప్రాచీన భాష హెూదాను కల్పించడానికి తగిన ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో, మారిషస్, మలేషియా, సింగపూర్, ఫిజి, ఇలా ఆయా దేశాల్లో తెలుగు భాషాభోధన జరగటం తెలుగు భాషను సజీవ భాషగా ఉంచడానికి జరిగిన, జరుగుతున్న ప్రయత్నాల్లో భాగం. అయితే అంతటితోనే సంతృప్తి పడకుండా తెలుగు భాషను అభివృద్ధి పరచుకోడానికి, భాషావ్యాప్తికి, అనువాదాలు ఎంతో ఆవశ్యకం. ఇవి రెండు విదాలుగా జరగవలసి ఉంది. మొదటిది తెలుగు నుండి ఇతర భాషల్లోకి అనువదించడం, మరొకటి ఇతర భాషల నుండి తెలుగులోకి అనువాదాలు చేయడం. దేష భాషలందు తెలుగు లెస్స, ఇటలియన్ ఆఫ్ ద ఈస్ట్, సుందర తెలుగు అని ఆయా రకాలుగా తెలుగేతరులచే పొగడబడిన తెలుగు భాషా విశిష్టతకి, సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకు రావడానికి, అదేవిదంగా ఆయా భాషల్లో

లభ్యమౌతున్న వైద్య విజ్ఞాన సాంకేతిక విషయాల్ని మన సొంతం చేసుకోడానికి అనువాదాల ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఈ అనువాద ప్రక్రియలో అభివృద్ధిని సాధించాలంటే అనువాద ఉపకరణల్ని సమకూర్చుకోవాలి. వాటిలో ప్రధానమైనవి సూక్ష్మ వివరణ పదకోశాలు (detailed dictionaries), వ్యాకరణ పదకోశాలు, ఆయా శాస్త్ర పదకోశాలు మొదలగునవి.

అయితే అనువాదమనేది అంత సులభమైనది కాదు. అనువాదంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలు భాషాసంస్కృతులకు సంబంధించినవి. భాషాసమస్యల్లో పేర్కోదగ్గవి ధ్వనుల బేధం వల్ల, వ్యాకరణ బేధం వల్ల, వాక్య నిర్మాణ క్రమం వల్ల ఏర్పడే సమస్యలు. రెండవది సాంస్కృతిక సమస్యలు. జాతీయాలు, నుడికారాలు, సామెతలు మొదలగునవి ఒక జాతి సంస్కృతిని, ఆచారవ్యవహారాల్ని, నమ్మకాల్ని, ప్రతిబింబిస్తాయి. వీటిని మరో భాషలోకనువదించటం అంత సులభం కాదు. కొన్ని ఉదాహరణల్ని పరిశీలిద్దాం. ఇంగ్లీషులో dressed chicken అనేదానికి తెలుగులో సమానార్థకం వెతకాలంటే కష్టమే అవుతుంది. అలాగే dating, courting, wooing అనేవి తెలుగులోకి అనువదించాలంటే సంస్కృతీపరమైన సమస్య ఎదురవుతుంది. అలాగే తెలుగులో ఎండను తెల్పే పదాలు చాలా ఉన్నాయి. ఉదాహరణకి ఎండ, పొడెండ, నీరెండ, మూగెండ, మండుటెండ, పొద్దుటెండ, మొదలగు పదాలున్నాయి. వీటిని ఎస్కిమోల భాషలోకి అనువదించాలంటే సమస్య ఎదురవుతుంది. అదేవిదంగా, ఇంగ్లీషులో ice, mist, snow, dew, fog, frost అనే పదాలు వేర్వేరు అర్థచ్ఛాయల్లో ఉపయోగించబడతాయి. ఈ పదాలు తెలుగులోకి అనువదించాల్సి వస్తే అనువాదకుడు సమస్యనెదుర్కోవల్సి వస్తుంది.

అందుకే అనువాదం కత్తిమీద సాములాంటిదంటారు. అనువాదం చేయడం కంటే ఒక స్వతంత్ర రచన చేయడం తేలికనడంలో సందేహంలేదు. ఫ్రెంచి రచయిత, తత్వవేత్త అయిన వాల్టేర్ ఇలా అంటాడు: "Translations are like women: When they're beautiful they're not faithful and when they're faithful they're not beautiful." తెలుగులో "అనువాదం స్త్రీలాంటిది: అందంగా ఉంటే విధేయంగా ఉండదు, విధేయంగా ఉంటే అందంగా ఉండదు". ఇది స్త్రీలవిషయంలో ఎంతవరకు సత్యమో చెప్పలేంకానీ అనువాద విషయంలో మాత్రం నిజమేననిపిస్తుంది. అనువాదమనేది మూల భాషకు విదేయంగాను, అందంగాను చేయడమనేది కత్తిమీద సాములాంటిది.

ఈ సమస్యలన్నిటిని అధిగమించి తెలుగు భాష అనువాద రంగంలో అభివృద్ధిని సాధించాలని ఆశిద్దాం, ఆ ఆశయ సాధనకు ప్రయత్నిద్దాం.

నేడు ప్రపంచవ్యాప్తంగా American Translators Association, International association of conference Interpreters, French Literary translators association, German Translators Association ఇత్యాది వందలకొలది సంస్థలు పనిచేస్తున్నాయి. ఒక్క అమెరికన్ ట్రాన్స్లేటర్స్ అసోసిఏషన్ లోనే పదివేలమంది పైగా అనువాదకులున్నారు.

అనువాదరంగంలో కృషిచేసిన Eugine Nida, JC Cat Ford, Peter Newmark, Basinet మొదలగు వారు పదపదానువాదం, స్వేచ్ఛానువాదం, భావానువాదం, సజీవానువాదం, ఇలా రకరకాలుగా సిద్ధాంతీకరించారు.

చరిత్రలో మునుపెన్నడూ విననంత వేగంగా శాస్త్ర విజ్ఞానం వెల్లివిరుస్తున్న ఆధునిక కాలంలో ఈ విజ్ఞానాన్ని, శాస్త్రాన్ని ఎలా మనస్వంతం చేసుకోగలం? అంతేకాదు, ఈ విజ్ఞాన వారసత్వాన్ని 80 మిలియన్ల తెలుగు వారికి ఎలా అందించగలం? అదేవిదంగా సుసంపన్నమైన, విలక్షణమైన తెలుగు భాషాసంస్కృతులకు అంతర్జాతీయ గుర్తింపు ఎలా తేగలం? అని ఆలోచిస్తే తెలుగులో అనువాదావశ్యకత ఎలా ఎక్కువగా ఉందో అర్థమవుతుంది.

- హె ఫ్సీబ సుంకరి